Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

ఆదివారం 6 ఏప్రిల్ 2025

ఎడిటర్: నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 36
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar




- స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఈ.వి.నరసింహా రెడ్డి,ఐఏఎస్ వెంటనే స్పందించాలి
- డీఈవోల బదిలీ తక్షణమే జరగాలి
- ప్రభుత్వం స్పెషల్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి
- ఫీజు రెగ్యులేషన్ కమిటీని బలపరిచాలి
- విద్యను వ్యాపారంగా మార్చొద్దు - పిల్లల భవిష్యత్తును కాపాడండి
- ఫీజుల నియంత్రణ కోసం స్పష్టమైన పాలసీ తీసుకురావాలి
- బిల్లుల లేకుండా డబ్బు వసూలు చేసిన స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఫీజుల పేరుతో బెదిరింపులకు పాల్పడే స్కూళ్ల లైసెన్స్ రద్దు చేయాలి
- స్కూల్ యాజమాన్యాలపై నిఘా పెట్టే ప్రత్యేక బృందాన్ని నియమించాలి
- పన్నుల వ్యవస్థను ప్రైవేట్ స్కూళ్లపై పటిష్టంగా అమలు చేయాలి
- తల్లిదండ్రులకు తమ ఇష్టానుసారంగా బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కల్పించాలి
- విద్యా హక్కుపై తూట్లు పొడిచేలా టీసీ బెదిరింపులు ఇచ్చే స్కూళ్లపై ప్రభుత్వ లైసెన్సు రద్దు చేయాలి




# ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై విద్యాశాఖ మౌనం ఎందుకు?



నాగళ్ళ చంద్ర శేఖర్, ఎడిటర్ శుభ తెలంగాణ

(హైదరాబాద్/శుభ తెలంగాణ ప్రత్యేకం / ఎడిటర్ చంద్రశేఖర్)

## తక్షణమే స్పందించాలన్న విద్యార్థుల తల్లిదండ్రులు...

తెలంగాణలో ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ రోజురోజుకు మరింత తీవ్రమవుతోంది.విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మలచుకున్న యాజమాన్యాలు,తమకు నచ్చినట్లు ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయి.అధిక ఫీజులు, బుక్స్,యూనిఫాంలు కొనుగోళ్లపై బలవంతపు ఒత్తిళ్లు,రసీదు లేకుండా నగదు వసూలు వంటి అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నా,స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ మాత్రం మౌనం వహిస్తోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తల్లిదండ్రులు ఫీజుల పెరుగుదలపై ప్రశ్నిస్తే,స్కూల్ యాజమాన్యాలు "మీ పిల్లలకు టీసీ ఇస్తాం"అంటూ బెదిరింపులకు దిగుతున్నా యని వారు పేర్కొంటున్నారు.మధ్యలో స్కూల్ మార్పు సాధ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.ఇది విద్యా హక్కులపై ఓ తీవ్ర దాడిగా అభివర్ణిస్తున్నారు. తల్లిదండ్రుల మాటల్లో స్కూళ్లు కేవలం చదువుని కాదు,అవసరాలను కూడా వ్యాపారంగా మార్చుకుంటున్నాయి.

**స్కూల్ స్టోర్ నుంచే బుక్స్,బ్యాగ్స్,**

యూనిఫాంలు కొనాలని ఒత్తిడి తెస్తున్నారు.మార్కెట్లో తక్కువ ధరకు దొరికే వాటిని అధిక ధరకు అమ్ముతూ లాభాల కోసం విద్యా వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నాయన్నారు. ఇదంతా జరుగుతుండగా విద్యాశాఖ మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఫీజు నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫీజు రెగ్యులేషన్ కమిటీ నివేదిక ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీలు,గైడ్‌లైన్లు కేవలం పేరుకే పరిమితమైపోతుండగా,వాటి అమలులో మాత్రం శూన్య స్థాయే కనిపిస్తోంది. అలాగే,తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు (డీఈవోలు) తమ కర్తవ్యాలను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ తక్షణమే స్పందించి,ఈ నిర్లక్ష్య అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం డీఈవోలు కేవలం స్కూల్ లైసెన్సుల మంజూరులోనే ఆసక్తి చూపుతూ,నెలనెలా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల నుంచి లాభసాటి 'గిఫ్ట్‌లను' స్వీకరిస్తూ తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.విద్యార్థుల హక్కుల పరిరక్షణ,తల్లిదండ్రుల ఆందోళనలపై స్పందించాల్సిన అవసరం ఉన్నా,వారు పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తమవుతోంది. స్కూళ్ల నిర్వహణ,ఫీజుల నియంత్రణ,అక్రమాల నివారణ వంటి కీలక అంశాల్లో డీఈవోలు పూర్తిగా చేతులెత్తేశారని,ఈ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం,తగ్గిపోతోందని తల్లిదండ్రులు, అంటున్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే చర్యలుతీసు కొని, బాధ్యతలపై గట్టి మార్గదర్శకాలు, రూపొందించాలని,పాఠశాలల నిర్వహణలో నైతికతకు ప్రాధాన్యత ఇచ్చేలా వ్యవస్థను మారుస్తామని కోరుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లపై ఎలాంటి ఆర్థిక దర్యాప్తులు లేకపోవడం,పన్నుల ఎగవేతపై సంబంధిత శాఖలు స్పందించకపోవడం నల్లధన చలామణికి దారి తీస్తోందని మేధావులు,తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆన్లైన్ పేమెంట్‌కు అవకాశం ఇవ్వకుండా కేవలం క్యాష్‌లోనే డబ్బులు వసూలు చేయడం,బిల్లు ఇవ్వకపోవడం నిబంధనలకు వ్యతిరేకమని,చట్టాలను ధిక్కరించే చర్యలుగా వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో,ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు.అక్రమంగా డబ్బులు వసూలు చేసే స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకొని,వారి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ డా.యోగిత



# మైనార్టీలపై తమది కపట ప్రేమే

- 30 కోట్ల మంది మైనార్టీల పట్ల తమది కపట ప్రేమేనని నిరూపించుకున్న ఎన్నికల గాంధీలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

శుభ తెలంగాణ హైదరాబాద్

దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ - మిగతా 3లో

# హెచ్‌సీయూ విషయంలో అబద్ధపు ప్రచారాలు

## బాధ్యులపై కేసులు నమోదు చేయండి

## పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి

## ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



శుభ తెలంగాణ హైదరాబాద్

యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది.కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్ బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల - మిగతా 3లో

